సార్ యాదిలో..

ఊరూరా ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి

చేవెళ్లటౌన్, జూన్, 21: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రూపశిల్పి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్‌తో కలిసి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ స్వయం పాలనా స్వాప్నికుడు, స్వరాష్ట్ర కోసం సాగిన ఉద్యమాల్లో భావజాల వ్యాప్తికి తన జీవితాంతం కృషి చేసిన వ్యక్తి జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనే జీవిత లక్ష్యంగా బతికిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింటు, డైరెక్టర్లు వెంకటేశ్, మహేశ్, నాయకులు వైభవ్‌రెడ్డి, రాంప్రసాద్, శ్రీనివాస్ చారి, చేవెళ్ల విశ్వబ్రాహ్మణ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు జయశంకర్ సార్

షాద్‌నగర్ : తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, తొలి మలి దశ ఉద్యకారుడు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం షాద్‌నగర్ పట్టణం న్యూ సిటీ కాలనీ పార్కులో ఉన్న ఆయన విగ్రహం వద్ద ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ ఈటె గణేశ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సాధనలో ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. నేటితరం ఉద్యమకారులకు ఆదర్శప్రాయుడని అభిప్రాయపడ్డారు. ఆచార్య జయశంకర్ సూచనలతో ఆయన అడుగు జాడల్లో పయనించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించే వరకు విశ్రమించలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజావరప్రసాద్, రాజ్యలక్ష్మి, నారాయణ, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనర్సింహారెడ్డి, లక్ష్మణ్‌నాయక్, ముత్యాల నర్సింహ గౌడ్, యుగేందర్, వెంకట్రాంరెడ్డి, జూపల్లి శంకర్, చెట్ల నర్సింహ, శేఖర్, వెంకటేశ్, రాఘవేందర్, హరికృష్ణ, అశోక్, అందె జంగరాజు, రాము, శ్రీశైలం, మల్లేశ్, యాదగిరి, రవియాదవ్, కిషోర్, శివ, రఘు ముదిరాజ్, శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో

ఇబ్రహీంపట్నంరూరల్ : జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీపీ కృపేశ్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, ఏపీవో తిరుపతాచారి, సిబ్బంది, పాల్గొన్నారు

ఆమనగల్లులో

ఆమనగల్లు : ఆమనగల్లులో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నేనావత్ అనిత, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, ఎంపీడీవో మాధురీ, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, మంగమ్మ, నాయకులు నిట్ట నారాయణ, విజయ్‌కుమార్, విజయ్‌రాథోడ్ ఉన్నారు.

షాద్‌నగర్ పట్టణం న్యూ సిటీ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు, జూన్ 21: రోడ్లతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మల్లాపూర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అంబటి ప్రభాకర్, రవినాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు దశరథ్‌నాయక్ మాజీ ఎంపీటీసీ మోడి దర్శన్, నాయకులు జయందర్‌రెడ్డి, నరసింహ, చెన్నయ్య, దయానంద్‌రెడ్డి, పాపిరెడ్డి, సుధాకర్, రామకృష్ణారెడ్డి, మల్లేశ్, రాములుగౌడ్, శ్రీను పాల్గొన్నారు.

నీట్ పరీక్ష అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

ప్లకార్డులతో ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు, జూన్ 21: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐసీసీ, డీసీసీ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మండ్లీ రాములు, జిల్లా నాయకులు కృష్ణానాయక్, మైనార్టీ నాయకులు ఖాదర్ ఖాద్రీ, అబ్దుల్ ఖాదర్, కరీం, ప్రసాద్, మహేశ్, శేఖర్ గౌడ్, మల్లయ్య, శ్రీను, సురేశ్, వెంకటేశ్, తిరుమలేశ్, మైసయ్య పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు..

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 21 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతున్న హెచ్‌ఆర్‌డీ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని సీతారాంపేట్ గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం ఎంఈవో వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల చదువుకోసం అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, పెన్నులు, నోటుబుక్స్, టై, బెల్టులతో పాటు ఇతర సామగ్రిని పాఠశాలలోనే ఇస్తామని లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్, రాంబాబు, జైపాల్‌రెడ్డి, చందు, ఆనంద్ పాల్గొన్నారు. స్పందించిన ఎంఈవో వెంకట్‌రెడ్డి నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నల్లవెల్లిలో నిర్వహిస్తున్న గ్రామసభ

యాచారం, జూన్21: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో విద్యుత్ లోవోల్టేజీ సమస్యలున్నాయని వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటిని తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ స్తంభాలు కావాలని కోరారు. ఉపాధి కూలీలకు పని కల్పించి పెండింగ్‌లో బిల్లులను చెల్లించాలని కోరారు. సమావేశంలో ఎంపీటీసీ లక్ష్మీపతి, పీఆర్ఏఈ ఉస్మాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రజిత, మిషన్ భగీరథ ఏఈ అనిరుధ్, ఆర్‌అండ్‌బీ ఏఈ వినోద్‌కుమార్, ఈసీ శివశంకర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

విద్యుత్ తీగలు తగిలి విద్యార్థి మృతి

పెద్దఅంబర్‌పేట, జూన్ 21: హాస్టల్ గోడ దూకుతుండగా కరెంటు తీగలు తగిలి ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. తెనాలికి చెందిన కర్రి విజయ్‌కుమార్, చాముండేశ్వరి దంపతులకు కుమార్తె, కొడుకు గిరీశ్‌కుమార్ (15)తో తొమ్మిదేండ్లుగా హైదరాబాద్‌లోని మారేడ్‌పల్లిలో నివసిస్తున్నారు. ఈ నెల 12న అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొహెడ గ్రామంలో ఉన్న ఓ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో గిరీశ్‌ను ఇంటర్ ఫస్టియర్‌లో జాయిన్ చేశారు. గిరీశ్ హాస్టల్ నుంచి బయటపడాలని గురువారం అర్ధరాత్రి హాస్టల్ గోడ దూకేందుకు ప్రయత్నిస్తుండగా కరెంటు తీగలు తగిలి గోడపై నుంచి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. గిరీష్ కనిపించడంలేదని శుక్రవారం ఉదయం కాలేజీ యాజమాన్యం దృష్టికి రాగా సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా అర్ధరాత్రి గిరీష్ గోడ వద్దకు వెళ్తున్నట్టు గుర్తించారు. అక్కడకు వెళ్లి చూడగా అతడు మృతిచెంది ఉన్నాడు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు.

ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నేనావత్ అనిత

ఆమనగల్లు, జూన్ 21: మండల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీపీ నేనావత్ అనిత కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పాలకవర్గం ఏర్పాటై జూలై 4వ తేదీకి ఐదేండ్లు పూర్తవుతుందని, ఇదే ఆఖరి సమావేశం అని పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ఇదే విధంగా కలిసికట్టుగా ఉంటూ ప్రజలకు సేవలు అందిద్దామని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అనంత రెడ్డి, ఎంపీడీవో మాధురి, ఎంపీటీసీ సభ్యులు కుమార్, మంగమ్మ, సరిత, కోఆప్షన్ సభ్యుడు హాజీపాషా, ఏడీఏ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంఈవో సర్దార్‌నాయక్, ఉప తహసీల్దార్ వినోద్, ఎంపీవో శ్రీలత, సీనియర్ సహాయకుడు కుమార్, ఏవో అరుణకుమారి, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల శాఖల ఏఈలు కృష్ణయ్య, రవితేజ, తిరుపతయ్య, ఏపీవో మాధవ రెడ్డి ఉన్నారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

యాచారం, జూన్ 21: మండలంలోని తక్కళ్లపల్లితండాకు చెందిన రమావత్ శంకర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం దవాఖానలో చేరాడు. వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ కింద రూ.2,10,000 ఎల్‌వోసీ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ జగదీశ్‌రాథోడ్ అందజేశారు.

ప్రభుత్వ భూములు కాపాడాలి

తహసీల్దార్ అన్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దామర్లపల్లి గ్రామస్తులు

షాబాద్, జూన్ 21: ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టాలని దామర్లపల్లి గ్రామస్తులు శుక్రవారం షాబాద్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అన్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని దామర్లపల్లి గ్రామంలో సర్వే నంబర్ 264లోని ప్రభుత్వ భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కుల సంఘాల జేఏసీ నాయకుడు కర్రె శ్రీశైలం, బీఆర్ఎస్ మండల బీసీసెల్ ఉపాధ్యక్షుడు కమ్మరి దయాకర్‌చారి, గ్రామస్తులు కృష్ణయాదవ్, మల్లేశ్, ప్రభాకర్‌చారి, కృష్ణ, కుమార్, అనిల్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులివ్వాలి

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 21 : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి గ్రామాలభివృద్ధి కోసం కృషిచేయాలని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షులు కృపేష్ అన్నారు. మండల పరిధిలోని పోచారం గ్రామంలో రూ.4లక్షలతో భూగర్భడ్రైనేజీ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నర్సింహ, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, నాయకులు రమేశ్, ఐలయ్య, భగీరథ్‌సాగర్, శ్రీకాంత్, మల్లేశ్, జనార్ధన్, గణేశ్, బాలయ్య తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

యాచారం, జూన్21: మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన గౌరవ వేతనం, మెనూ చార్జీలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈవోకు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ చందూనాయక్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు.

ఆమనగల్లు ఎస్ఐ బదిలీ

ఆమనగల్లు, జూన్ 21 : ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బాల్‌రాం నాయక్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు ఆమనగల్లు ఎస్ఐగా బదిలీ అయ్యారు.

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌నాయక్

కడ్తాల్, జూన్ 21: సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కడ్తాల్ మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ తండాకు చెందిన జర్పుల శంకర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నట్లు శంకర్ తెలిపారు. అలాగే జిల్లా కో-కన్వీనర్‌గా మండలంలోని టాక్‌రాజ్‌గూడ తండాకు చెందిన మూడవత్ కోట్యానాయక్ నియమితులయ్యాడు.

మాజీ మంత్రిని నుకలిసిన బీఆర్ఎస్వీ నేత

మాజీ మంత్రి హరీశ్ రావుతో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కోనపురం శిశుపాల్

చేవెళ్ల రూరల్, జూన్ 21 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్వీ (భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) రాష్ట్ర కార్యదర్శి కోనపురం శిశుపాల్ శుక్రవారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో పాటు నాయకులు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

ఎంపీవో మధుసూదనాచారిని సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

కడ్తాల్, జూన్ 21: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీడీవో సుజాత అన్నారు. మండలంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న మధుసూదనాచారి బదిలీపై మంచాల మండలానికి వెళ్లారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోను ఎంపీడీవో, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు పనులు నిలిపివేయాలి

షాబాద్, జూన్ 21: శంకర్‌పల్లి మండలంలోని బయన్నగూడ గ్రామంలో నిర్మిస్తున్న చెత్త డంపింగ్‌యార్డు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని జిల్లా పంచాయతీ కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్‌కు గ్రామస్తులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వారి వెంట గ్రామస్తులు ఉన్నారు.

పకడ్బందీగా అంగన్‌వాడీ సెంటర్లను నిర్వహించాలి

మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య

యాచారం, జూన్21: అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల అంగన్‌వాడీ వర్కర్లకు నిర్వహించే మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి టీచర్లకు ప్రైమరీ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొత్తూరులో రైల్వే అండర్ పాస్ నిర్మించాలి

డివిజనల్ రైల్వే మేనేజర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం

కొత్తూరు, జూన్ 21: మున్సిపాలిటీ పరిధిలోని రేల్వే క్రాసింగ్ వద్ద ఆర్వోబీ లేదా అండర్‌పాస్ నిర్మించాలని దక్షిణ మధ్య రైల్వే డివిజినల్ మేనేజర్‌కు శుక్రవారం కొత్తూరు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. వెంటనే ఆర్‌వోబీ లేదా అండర్‌పాస్ నిర్మించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వీరితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, జోగుబాల్‌రాజు, సురేందర్, రాజశేఖర్‌రెడ్డి, రవి, శివశంకర్‌గౌడ్ ఉన్నారు.

ఫర్టిలైజర్ షాపులపై నిరంతర నిఘా

కొత్తూరు, జూన్ 21: ఫర్టిలైజర్ షాపులపై నిరంతరం నిఘాపెట్టి నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ ఏడీఏ రాజారత్నం అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చేగూర్ రోడ్డులో ఉన్న ధరణి సీడ్స్ ఫర్టిలైజర్ షాపును ఏడీనీ రాజారత్నం శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు, స్టాక్ తనిఖీ చేశారు. అలాగే ఏరువులు, విత్తనాలను ప్యాకెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎమ్మార్పీ ధరకే విత్తనాలు విక్రయించాలన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 21 : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవటం సిగ్గుచేటన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న విద్యాశాఖమంత్రి పదవిని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ.. మహిళ మృతి

కొత్తూరు, జూన్ 21: బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన కొత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వై జంక్షన్ సమీపంలో శుక్రవారం జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. సిద్ధాపూర్ గ్రామానికి చెందిన పర్వతాలు, ఆయన భార్య పద్మమ్మ కొత్తూరు నుంచి శంషాబాద్ వైపునకు వెళ్తున్నారు. వెనుక నుంచి వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో పద్మమ్మ కాలు నుజ్జు నుజ్జు అయింది. హుటాహుటిన శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో అప్పటికే పద్మమ్మ మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరసింహారావు తెలిపారు.

మాట వినలేదని కత్తితో దాడి

షాద్‌నగర్, జూన్21: తన మాట వినలేదని ఓ హోటల్ యజమానిపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన షాద్‌నగర్ పట్టణంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన అహ్మద్ హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఆషియాన హోటల్ పక్కన కొనసాగుతున్న మరో హోటల్‌లో కార్మికుడిగా ఉపాధి పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆషియాన హోటల్ యజమాని సాబెల్ హోటల్‌ను మూసివేసే క్రమంలో తమ హోటల్ ముందు ఉన్న వస్తువులను లోపల పెట్టాలని అహ్మద్‌కు చెప్పాడు. ఆహ్మద్, సాబెర్ మాటలను పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన సాబెర్ అహ్మద్‌తో వాగ్వాదానికి దిగాడు. సాబెర్ తన వద్ద ఉన్న కత్తితో అహ్మద్‌పై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం కోసం అహ్మద్‌ను హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళ ఆత్మహత్య

చేవెళ్ల రూరల్, జూన్ 21 : ఓ మహిళ భర్త, కూతురు మరణించడంతో మనస్తాపం చెంది బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల మండలం చన్వెల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చన్‌వెల్లి గ్రామానికి చెందిన జంగమ్మ (78) కొంతకాలం క్రితం భర్త, కూతురు చనిపోవడంతో మనస్తాపం చెంది గురువారం మధ్యాహ్నం గ్రామంలోని ఓ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

లెక్చరర్‌పై కేసు నమోదు

ఇబ్రహీంపట్నం, జూన్ 21 : విద్యార్థినిపట్ల అసభ్యకరంగా మెసేజ్‌లు పెడుతూ.. వేధింపులకు గురిచేసిన ఓ లెక్చరర్‌పై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని ఓ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న శోభన్‌బాబు అదే కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థినికి అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెడుతూ.. తరుచుగా వేధింపులకు గురిచేస్తుండడంతో విద్యార్థిని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో విద్యార్థిని తల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు లెక్చరర్ శోభన్‌బాబుపై కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై మారయ్య తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఘనంగా యోగాడే

యోగా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, జూన్ 21: ప్రతి రోజూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. .

యోగాతో మానసిక ఉల్లాసం..

యోగాతో మానసిక ఉల్లాసం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అందె బాబయ్య, రమేశ్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ..

షాద్‌నగర్ మున్సిపాలిటీలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ మహిళా డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువు చెన్నయ్య, ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, పీఈడీ లక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కడ్తాల్ : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలరాజు, అంగన్‌వాడీ టీచర్లు, మైసిగండి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో ..

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్